7

సాక్షి అనకాపల్లి

ఆదివారం : 2 : జూలై : 2023

న్యూస్‌రీల్

పీఏసీఎస్‌లో రూ.96 లక్షల దుర్వినియోగం

- రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

నర్సీపట్నం: స్థానిక పీఏసీఎస్‌లో రూ.96 లక్షలు దుర్వినియోగం జరిగినట్టు ప్రాథమిక విచారణలో బయటపడిందని డీసీసీబీ మేనేజర్ నాయుడు తెలిపారు. చెట్టుపల్లి పీఏసీఎస్‌లో సీఈవోగా పనిచేసిన పిట్టా చలపతి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు విచారణలో గుర్తించారు. ఈ ఏడాది మే నెలలో చలపతి పదవీ విరమణ పొందారు. ఇతనిపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. దీంతో పదవీ విరమణ బెనిఫిట్స్ ఇవ్వరనే ఉద్దేశంతో నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు అధికారులు గుర్తించారు. చలపతి నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాల నిమిత్తం వారికి తెలియకుండా పీఎఫ్, ఎరియర్స్ పేరుతో అక్రమంగా రూ.96 లక్షలు సొసైటీ ఖాతా నుంచి డ్రా చేసినట్టు డీసీసీబీ అధికారులు గుర్తించారు. బిజినెస్ ప్లాన్‌కు సంబంధించి ప్రతి పీఏసీఎస్ నుంచి నుంచి జమా ఖర్చుల వివరాలు పంపించాలని డీసీసీబీ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నర్సీపట్నం డీసీసీబీ మేనేజర్ నాయకుడు, సూపర్‌వైజర్ సత్యనారాయణ పీఏసీఎస్ జమా ఖర్చులను పరిశీలించడంతో రూ.96 లక్షలు దుర్వినియోగమైనట్టు బయటపడింది. ఈ మేరకు వారు ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పిట్టా చలపతి నర్సీపట్నం రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టినట్టు బ్రాంచ్ మేనేజర్ నాయుడు తెలిపారు. సోమవారం అనకాపల్లి జిల్లా డీసీవో విచారణ నిర్వహించనున్నట్టు చెప్పారు.

నేడు మారేపల్లిలో గిరి ప్రదక్షిణ

దేవరాపల్లి: మారేపల్లిలో ఆదివారం గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పాండవుల మెట్టపై శ్రీదేవి భూదేవి కల్యాణ వేంకటేశ్వర స్వామి వేంచేసి ఉన్నారని, పాండవుల మెట్ట వద్ద శారదా నది ఒడ్డున స్వామి వారి పాదాల నుంచి ఆదివారం సాయంత్రం 4 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుందని చెప్పారు. వాక ముత్యాలమ్మ తల్లి జంక్షన్, వెంకటరాజుపురం, తెనుగుపూడి భీమలింగేశ్వర ఆలయం, మారేపల్లి బీసీ కాలనీ మీదుగా స్వామి పాదాల వద్దకు చేరుకుని ముగుస్తుందన్నారు. సుమారు ఏడు కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొనాలని కోరారు.

వడ్డాది ఆస్పత్రి తనిఖీ



మందుల నిల్వలను తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి హేమంత్

బుచ్చెయ్యపేట: మండలంలోని వడ్డాది ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా వైద్యాధికారి హేమంత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక, రికార్డులు, లేబరేటరీలో జరుగుతున్న పరీక్షలు,మందుల నిల్వలను తనిఖీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలను రోజూ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వైద్యాధికారి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు

మునగపాక: విశాఖపట్నంలోని కలెక్టరేట్ సమీపంలో జిల్లా ఎన్జీవో హోమ్‌లో ఆదివారం వర్క్‌షాపు జరుగుతుందని ఏపీ ఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఉమామహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో 143 జీవోపై ఎన్జీవోస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు వర్క్‌షాపు జరుగుతుందన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, కార్యదర్శి ఆర్.రవిశంకర్‌ల అధ్యక్షతన జరిగే సమావేశానికి వైద్య ఉద్యోగులు హాజరుకావాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 మంది సిబ్బందితో ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు అవసరమయ్యే సిబ్బంది సర్దుబాటుకు సంబంధించి అవగాహన సదస్సు జరుగుతుందన్నారు. ప్రతి వైద్య ఉద్యోగి సమావేశానికి హాజరుకావాలని ఉమామహేష్ కోరారు.

జగనన్న సురక్ష సక్సెస్

- మొదటి రోజు 49 సచివాలయాల పరిధిలో శిబిరాలు
- 17,590 ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా జారీ



మామిడిపల్లిలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

తుమ్మపాల: పథకాలందని అర్హులందరికీ జగనన్న సురక్ష ద్వారా లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమం మొదటి రోజు విజయవంతమైంది. గత నెల 24వ తేదీ నుంచి స్వీకరించిన వినతులకు సంబంధించి 17,590 ధ్రువీకరణపత్రాలను మొదటి రోజు శనివారం ఉచితంగా అందజేశారు. 49 గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన శిబిరాల్లో ధ్రువీకరణ పత్రాలు జారీచేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలానికి రెండు బృందాల చొప్పున మండలస్థాయి అధికారులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 522 సచివాలయాల్లో నెల రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. 5,74,527 కుటుంబాలను కలిసి వలంటీర్లు వినతులు స్వీకరిస్తున్నారు. 9,132 మంది వలంటీర్లు సర్వేలో పాల్గొన్నారు. శనివారం జిల్లాలో అనకాపల్లి మండలం తుమ్మపాల, కోడూరు, అచ్యుతాపురం మండలంలో నునపర్తి, భోగాపురం, మాడుగుల మండలంలో చీడికాడ, మాడుగుల, కస్పాజగన్నాథపురం, గొట్టివాడ అగ్రహారం, అప్పలరాజుపురం, చోడవరం మండలంలో గంధవరం, గౌరీపట్నం, దేవరాపల్లి మండలంలో వేచలం, మామిడిపల్లి, గొలుగొండ మండలంలో సీహెచ్.నాగాపురం, ఏటిగైరంపేట, జీవీఎంసీ అనకాపల్లిలో అరుంధతీనగర్, సతకంపట్టు, కె.కోటపాడు మండలంలో ఆర్లి, అలమండ కోడూరు, కశింకోట మండలంలో ఇ.చౌడువాడ, తీడ, కోటవురట్ల మండలంలో చౌడువాడ, కోటవురట్ల, మాకవరపాలెం మండలంలో రాచపల్లి, తామరం, మునగపాక మండలంలో చెర్లోపాలెం, చూచుకొండ, నక్కపల్లి మండలంలో వేంపాడు, కాగిత, నర్సీపట్నం మండలంలో ఎరకన్నపాలెం, నర్సీపట్నంలో ఎస్సీకాలనీ, నాతవరం మండలం వైబీపేట, సమ్మచింత, పరవాడ మండలంలో పరవాడ-1, పరవాడ-2, పాయకరావుపేట మండలంలో పాయకరావుపేట, పీఎల్.పురం, రాంబిల్లి మండలంలో మురకాడ, కట్టుబోలు, రావికమతం మండలంలో పి.పొన్నవోలు, టి.అర్జాపురం, రోలుగుంట మండలంలో నిండుగొండ, కొసపూర్లపూడి, ఎస్.రాయవరం మండలంలో తిమ్మవరం, ఎస్.రాయవరం, సబ్బవరంమండలంలోఅమృతపురం, తవ్వవానిపాలెం, యలమంచిలి మండలంలో తెరువుపల్లి, కృష్ణాపురం గ్రామాల్లో జరిగినట్టు జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి మంజులవాణి తెలిపారు.

చాలా ఆనందంగా ఉంది..



గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం నెలల తరబడి తిరగాల్సి వచ్చేది. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నాతో పాటు చెల్లి, తమ్ముడుకు ఒకే రోజు కుల, ఆదాయ తదితర ఏడు ధ్రువీరణ పత్రాలు ఉచితంగా పొందాం. చాలా ఆనందంగా ఉంది.

– మణుగుల వెంకటలక్ష్మి, టి.అర్జాపురం, రావికమతం మండలం

అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యం

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: పేద ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న జగనన్న సురక్ష దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని మామిడిపల్లి, వేచలం గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. మామిడిపల్లిలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు.. ప్రభుత్వం ఉచితంగా సమకూర్చిన కుల, ఆదాయ, వివాహ, జనన తదితర ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం రూపకల్పన చేశారని, చిన్న చిన్న కారణాలతో పథకాలు అందని వారికి ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం చేకూరుతుందన్నారు.అత్యంత పారదర్శకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకుటి అప్పారావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల ప్రత్యేక అధికారి వి.రవీంద్రనాథ్, ఎంపీడీవో సీహెచ్. సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, మామిడిపల్లి సర్పంచ్ కర్రి సూరినాయుడు, తిమిరాం, వేచలం సర్పంచ్‌లు రెడ్డి సూర్యనారాయణ, నాగిరెడ్డి శరారినాయుడు, ఎంపీటీసీ పంచాడ సింహాచలంనాయుడు, జేసీఎస్ మండల ఇంచార్జ్ కె.వి.రమణ, ఎంఎల్‌వో పవన్‌కుమార్, స్థానిక ఉప సర్పంచ్ చల్లా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షతో సమస్యలకు చెక్

- మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపీ సత్యవతి



విద్యార్థినికి కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఎంపీ భీశెట్టి సత్యవతి

అనకాపల్లిరూరల్: పథకాల మంజూరులో అర్హులైన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. తుమ్మపాల -1, కోడూరు సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి ఇటువంటి పథకాలను ప్రారంభించలేదన్నారు. గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను గుర్తించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుమ్మపాల సచివాలయం పరిధిలో1,922 గృహాలుండగా, 1535 గృహాలకు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, కన్వీనర్లు వెళ్లి 286 వినతులను స్వీకరించారని చెప్పారు. అర్జీదారులు కోరుకున్న ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని చెప్పారు. ఎంపీ డాక్టర్ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సీఎం జగన్ ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతి,తహసీల్దార్ గంగాధరరావు,ఈవోపీఆర్డీ ధర్మారావు,సర్పంచ్ తట్ట పెంటయ్యనాయుడు,ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి



గౌరీపట్నంలో సర్టిఫికెట్లను అందజేస్తున్న కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

చోడవరం: జగనన్న సురక్ష గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి ఆదేశించారు. జగనన్న సురక్ష గ్రామసభలు శనివారం ప్రారంభమయ్యాయి. గౌరీపట్నం, గంధవరం గ్రామాల్లో జరిగిన సభల్లో కలెక్టర్ పాల్గొన్నారు. వలంటీర్ల ద్వారా గ్రీవెన్స్‌సెల్‌కు వచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారంపై మండల స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా 11 రకాల సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ రెండు సభల్లో సుమారు 730 అర్జీలు రాగా, వాటిలో 410 అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా వాటిని పరిశీలన అనంతరం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. గంధవరం గ్రామంలో బోర్ల ద్వారా వచ్చే నీరు తాగడం వల్ల పలువురికి పచ్చకామెర్లువచ్చి కిడ్నీ సమస్యలు తలెత్తాయని స్థానికులు ఫిర్యాదుచేయడంతో సమస్య పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలలు దాటిన మ్యారేజ్ సర్టిఫికెట్లు రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఇవ్వడానికి స్థానిక అధికారులు టోకెన్ బుక్‌చేయాలని ఆదేశించారు. 11సర్వీసులతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎవరికైనా మంజూరు కాకపోయినా అటువంటి దరఖాస్తులు కూడా స్వీకరించాలన్నారు. రేషన్‌కార్డులో స్లిపింగ్ చేయకపోవడంతో పలువురు ప్రభుత్వ పథకాల మంజూరుకు అర్హత కోల్పోయారని సర్పంచ్‌లు కోన చంద్రరావు, పల్లా నర్సింగరావు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తామన్నారు. మంజూరైన సర్టిఫికెట్లను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. ఈ సభల్లో స్పెషలాఫీసర్ రాజేశ్వరి, తహసీల్దార్ తిరుమలరావు, ఈవోపీఆర్డీ చైతన్య, సూపరింటెండెంట్ అమ్మాజి, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు,జేసీఎస్ కన్వీనర్ పతివాడ అప్పారావు, ఆర్ఐ గిరి పాల్గొన్నారు

హరి సంకీర్తన.. గిరి ప్రదక్షిణ

ఓం శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామియై నమః

సింహాద్రి అప్పన్నా.. అని ఆర్తితో పిలిస్తే అభయ హస్తం అందించే స్వామి.. శ్రీ వరాహ లక్ష్మీ నృసింహుడు. ప్రహ్లాదుడిని రక్షించేందుకు కృతయుగంలో వరాహ, నారసింహ రూపాలను ఒక్కటిగా చేసుకుని శ్రీ మహావిష్ణువు శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిగా వెలసిన ఆధ్యాత్మిక క్షేత్రం ఇది. చందన పరిమళాలు, సంపెంగ సౌరభాలతో శోభిల్లుతున్న సింహాచలం క్షేత్రంలోని ప్రధాన ఉత్సవాల్లో ఒకటి గిరి ప్రదక్షిణ. సింహగిరి చుట్టూ 32 కిలోమీటర్ల మేర కాలి నడక ఒక్కసారి ప్రదక్షిణ చేస్తే భూ ప్రదక్షిణతో సమానమని భక్తులు భావిస్తారు. నడక దారిలో ఎన్నో ఆధ్యాత్మిక అనుభూతులను మనసునిండా నింపుకుని.. హరినామస్మరణతో భక్తులు తన్మయత్వం చెందుతారు. **– సింహాచలం**

- ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లు ఇలా..

- భక్తులు గిరి ప్రదక్షిణ చేసే 32 కిలోమీటర్ల మార్గంలో 29 ప్రదేశాల్లో దేవస్థానం స్టాళ్లు ఏర్పాటు చేసింది. ఆ స్టాళ్లలో భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలు ఉంటాయి. ఇక్కడ జీవీఎంసీ మంచి నీటి సదుపాయం కల్పిస్తుంది.
- గిరి ప్రదక్షిణ మార్గంలో, సింహగిరిపై పురుషులు, మహిళలకు వేర్వేరుగా 18 ప్రదేశాల్లో 270 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు.
- మొత్తం 11 ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పలు ప్రైవేట్ ఆస్పత్రులు కూడా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయి.
- 108 అంబులెన్స్‌లతో పాటు పలు ప్రైవేట్ ఆస్పత్రుల అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచారు.
- గిరి ప్రదక్షిణను ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం అధికారికంగా ప్రారంభిస్తుంది. కొండ దిగువ తొలిపావంచా నుంచి దేవస్థానం ప్రచార రథం బయలుదేరుతుంది. రథంతోపాటు భక్తులు ప్రదక్షిణ ప్రారంభించవచ్చు.
- ఏటా ఉదయం నుంచి పలువురు భక్తులు గిరి ప్రదక్షిణ ప్రారంభించడం పరిపాటి. దీన్నిదృష్టిలో ఉంచుకుని ఆదివారం ఉదయం నుంచే తొలి పావంచా వద్ద భక్తులకు సేవలందించేందుకు ఏర్పాట్లు చేశారు.
- ఈ సారి హనుమంతవాక నుంచి పాత అడవివరం జంక్షన్‌కి వెళ్లే బీఆర్‌టీఎస్ రోడ్డులో రెండవ ఘాట్ రోడ్డు వద్ద కూడా భక్తులు కొబ్బరికాయలు కొట్టే ఏర్పాటు చేశారు. తొలి పావంచా వద్ద రద్దీని నియంత్రించేందుకు నిర్ణయంతీసుకున్నారు. అక్కడ స్వామి నమూనా ఆలయం ఏర్పాటు చేశారు.
- అడవివరంలోని తొలి పావంచా వద్ద, రెండవ ఘాట్‌రోడ్డు వద్ద కలిపి మొత్తం 100 కొబ్బరికాయల బ్రేకింగ్ స్టాండ్‌లు ఏర్పాటు చేశారు. తొలి పావంచా వద్ద మొత్తం 39 క్యూలను కొబ్బరికాయలు కొట్టే భక్తుల కోసం సిద్ధం చేశారు. సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గ్యాలరీలను ఏర్పాటు చేశారు. భక్తులను ఆ గ్యాలరీల్లో ఉంచి విడతల వారీగా కొబ్బరికాయలు కొట్టేందుకు అనుమతిస్తారు.
- 32 కిలోమీటర్ల దారిపొడవునా భక్తులకు ఆహార పదార్థాలు, పానీయాలు అందించేందుకు 50 వరకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చాయి.
- గిరి ప్రదక్షిణను పూర్తి చేసుకుని ఆదివారం రాత్రికే చేరుకునే భక్తులు ఎవరైనా ఉంటే.. వారి సౌకర్యార్థం రాత్రి 9 గంటల వరకు దర్శనాలు కల్పిస్తారు.
- ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని సింహగిరిపై సోమవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఆలయ ప్రదక్షిణలకు అనుమతిస్తారు.
- గిరి ప్రదక్షిణ పూర్తి చేసుకున్న భక్తులందరికీ సోమవారం ఉదయం 5 గంటల నుంచే దర్శనాలు అందించనున్నారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దర్శనాలు అందజేస్తారు. అనంతరం ఢిల్లీ ఉత్సవం నిర్వహించారు. తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయి.
- గిరి, ఆలయ ప్రదక్షిణ భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ఆలయ ఉత్తర రాజగోపురం వద్ద, దక్షిణ గోపురం వద్ద బ్రిడ్జిలను ఏర్పాటు చేసింది. కింద నుంచి స్వామి దర్శనానికి, వంతెనపై నుంచి ఆలయ ప్రదక్షిణ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ బాహ్య ప్రాకారం చుట్టూ దాదాపు 400 మీటర్ల మేర భక్తులు ప్రదక్షిణ చేయాల్సి ఉంటుంది.
- భక్తులందరికీ సోమవారం అన్నదాన భవనంలో కదంబం,దద్దోజనంను అన్నప్రసాదంగా అందిస్తారు.
- సోమవారం లక్ష లడ్డూలను సింహగిరిపై విక్రయించేందుకు సిద్ధం చేశారు.
- భక్తుల రద్దీ కారణంగా సోమవారం ఆలయ నీలాద్రిగుమ్మం వద్ద నుంచే లఘు దర్శనం ఏర్పాటు చేశారు. ఎవరికీ అంతరాలయ ప్రవేశం లేదని అధికారులు ప్రకటించారు.
- నగర సీపీ త్రివిక్రమ్‌వర్మ ఆధ్వర్యంలో 2,100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైం తదితర విభాగాల పోలీసులు శనివారం సాయంత్రానికే సింహాచలం చేరుకున్నారు. ఉన్నతాధికారులు వారికి పలు సూచనలు చేశారు. ఏయే ప్రాంతాల్లో విధులు నిర్వర్తించాలో డ్యూటీలు వేశారు.
- మెట్ల మార్గంలో కేవలం సింహగిరికి వెళ్లే భక్తులను మాత్రమే సోమవారం అనుమతిస్తారు. సింహగిరిపై నుంచి కొండదిగువకి దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల్లో చేరుకోవాల్సి ఉంటుంది. దేవస్థానం నాలుగు బస్సులు, 35 ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయి. దేవస్థానం సంబంధిత నగదును ఆర్టీసీకి చెల్లించింది.
- భక్తుల రద్దీకి అనుగుణంగా అటు పాత గోశాల వద్ద, ఇటు పాత అడవివరం వద్దనే ఆర్టీసీ బస్సులను నిలుపుచేస్తారు. మరే ఇతర వాహనాలను ఆ మార్గంలో అనుమతించరు.

నేడు, రేపు సింహగిరిపై ఆర్జిత సేవల రద్దు

సింహాచలం: గిరిప్రదక్షిణని పురస్కరించుకుని ఈనెల 2,3తేదీల్లో సింహగిరిపై ఆర్జిత సేవలు రద్దు చేసినట్టు ఈవో వి.త్రినాథరావు తెలిపారు. స్వామికి సుప్రభాతసేవ, ఆరాధన, నిత్యకల్యాణం, అష్టోత్తరం, సహస్రనామార్చన తదితర ఆర్జిత సేవల టికెట్లన్నీ రద్దు చేసినట్టు పేర్కొన్నారు.

గిరి ప్రదక్షిణ మార్గం	32 కిలోమీటర్లు
పుష్పరథం ప్రారంభం	నేటి మధ్యాహ్నం
	2 గంటలకు
ఆలయ ప్రదక్షిణ ప్రారంభం	రేపు తెల్లవారుజాము
	3 గంటల నుంచి
స్వామి దర్శనం ప్రారంభం	రేపు ఉదయం
	5 గంటల నుంచి
దేవస్థానం ఏర్పాటు చేసిన స్టాళ్లు	29
తాత్కాలిక మరుగుదొడ్లు	270
వైద్య శిబిరాలు	11
సేవలందించే సంస్థలు సుమారు	50
బందోబస్తుకు వచ్చిన పోలీసులు	2100
భక్తులకు సిద్ధం చేసిన లడ్డూలు	సుమారు లక్ష
ఉచిత ఆర్టీసీ బస్సులు	35

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



రాజబాబు, కొండబాబులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల: మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామానికి చెందిన గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు కోళ్ల రాజబాబు, ఆ సంఘం సభ్యుడు మొల్లి కొండబాబులు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి శనివారం చేరారు. వీరికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్ళపురెడ్డి వెంకటరాజారామ్,సర్పంచ్ మొల్లి రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు బొడ్డపు భాస్కరరావు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసై యువకుడి ఆత్మహత్య



చక్రపాణి మృతదేహం

కోటవురట్ల: చెడు వ్యసనాలకు బానిసైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సుంకపూరు గ్రామానికి చెందిన పారుపల్లి చక్రపాణి(19) శుక్రవారం అర్ధరాత్రి గ్రామ శివారున పొలాల్లో తమ పాకల వద్ద ఉన్న చింత చెట్టుకు చీరతో ఉరేసుకుని బలవన్మరణం పొందాడు. తెల్లవారు జామున తండ్రి భాస్కరరావు పొలానికి వెళ్లగా విగత జీవుడై చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. వెంటనే పక్క రైతు అప్పలనాయుడు సాయంతో కిందకు దించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఐటీఐ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చక్రపాణి జల్సాలకు, వ్యసనాలకు అలవాటు పడ్డాడు. అందుకు అప్పులు చేశాడు. చెడు అలవాట్లు మానుకోవాలని తండ్రి భాస్కరరావు పలుమార్లు హెచ్చరించినా పట్టించుకోలేదు. అప్పుల భారం అధికమై చివరకు ప్రాణాలు తీసుకున్నాడు. తండ్రి భాస్కరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

'ఫార్మా' ప్రమాదంపై విచారణ వేగవంతం

- జేసీ నేతృత్వంలో ఫైవ్‌మెన్ కమిటీ
- రియాక్టర్లలో జరిగిన రసాయన చర్య వల్లే పేలుడు జరిగినట్టు అనుమానం
- సేఫ్టీ ఆడిట్‌లో 2020లో సాహితీ ఫార్మాకంపెనీపై కేసు నమోదు
- ఈ ఏడాది కూడా నోటీసులు జారీ



ధర్నా చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

సాక్షి, అనకాపల్లి: అచ్యుతాపురం సెజ్‌లోని సాహితీ ఫార్మాకంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంపై జేసీ నేతృత్వంలో ఫైవ్‌మెన్ కమిటీ విచారణను వేగవంతం చేసింది. ఘటన జరిగిన కొన్ని గంటల్లో జేసీ జాహ్నవి నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేసిన విషయం తెలిసిందే. ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేస్తున్నారు. 2020లో భద్రతాచర్యలు పాటించలేదని సాహితీ ఫార్మాకంపెనీపై కేసు కూడా నమోదు అయింది. ఇదేవిషయమై ఈ ఏడాది ఇటీవల నోటీసులు కూడా జారీ చేసినట్టు సమాచారం. అంతేకాకుండా షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరగలేదని, రియాక్టర్లలో సాంకేతికలోపం, ఒత్తిడి కారణంగానే ఒక్కసారిగా పేలినట్టు కమిటీ విచారణలో తేలినట్టు సమాచారం. నాలుగు రియాక్టర్లలో ఒక దానిలో పేలుడు సంభవించినట్టు కమిటీ విచారణలో తేలినట్టు తెలిసింది.

భద్రతా ప్రమాణాలు పాటించాలి : కలెక్టర్

పరవాడ-అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా కంపెనీల్లో భద్రతాప్రమాణాలు పాటించాలని కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై కంపెనీలో ఉద్యోగులకు శిక్షణ కూడా కల్పించనున్నట్టు పేర్కొన్నారు.

పూర్తికాని పోస్టుమార్టం

మహారాణిపేట: అచ్యుతాపురం సాహితీ ఫార్మా పరిశ్రమలో మరణించిన వారికి ఇంకా పోస్టుమార్టం పూర్తి కాలేదు. ఈ పరిశ్రమలోని అగ్ని ప్రమాదంలో కార్మికులు పైలా సత్తిబాబు, ఉప్పాడ తిరుపతి మృతి చెందిన సంగతి విదితమే. పోలీసుల నుంచి పంచనామా నివేదిక రాకపోవడంతో పోస్టుమార్టం నిర్వహించలేదని వైద్యులు శనివారం తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ కార్మికులు బియ్య రామేశ్వర్, సాగిరెడ్డి రాజబాబు, సమంగి అప్పారావులను ఇండస్ ఆస్పత్రికి తరలించినట్టు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ తెలిపారు. కేజీహెచ్ సీఎస్‌ఆర్ బ్లాక్‌లో నూకనాయుడు మాత్రమే చికిత్స పొందుతున్నట్టు వివరించారు. ఫార్మా కంపెనీ ఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు బండారు సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీ క్షతగాత్రులకు రూ.15 లక్షలు ఇవ్వాలని జనసేన నాయకులు కోన తాతారావు, సుందరపు విజయకుమార్, శివప్రసాద్‌రెడ్డి,పసుపులేటిఉషాకిరణ్‌డిమాండ్ చేశారు.

సాహితీ ఫార్మా ఎదుట ఆందోళన

రాంబిల్లి: సాహితీ ఫార్మా వద్ద శనివారం మృతుల కుటుంబ సభ్యులు, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేశారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడుఆర్.రాము, నాయకులు దేముడు నాయుడు, సోమునాయుడు డిమాండ్ చేశారు.

రూ.34 లక్షల పరిహారం

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే రూ.25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా కంపెనీ యాజమాన్యం ఇన్సూరెన్స్, పీఎఫ్‌లతో కలిపి మరో రూ.9 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించినట్టు ఎస్ఐ దీనబంధు తెలిపారు. దీంతో మృతుల కుటుంబాలకు రూ. 34 లక్షల పరిహారం అందనుంది.

ఇటుక బట్టీలపై మైనింగ్ అధికారుల దాడులు



గొడిచర్ల సమీపంలో ఇటుకబట్టీ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై మైనింగ్, ఇరిగేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. నెల్లిపూడి, అమలాపురం, గొడిచర్ల తదితర గ్రామాల్లో సుమారు 10 ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి, సమీపంలో ఉన్న చెరువుల్లోంచి ఎటువంటి అనుమతులు లేకుండా వేలాది క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేసి బట్టీల వద్ద నిల్వ చేశారు. ముఖ్యంగా గొడిచర్ల జాతీయరహదారి పక్కన, రైల్వే గేటు చుట్టుపక్కల ఏర్పాటు చేసిన బట్టీల్లో మట్టినిల్వలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ అక్రమాలపై ఈ గతనెల 29న ఇటుక బట్టీల కోసం అనధికారికంగా మట్టి తవ్వకాలు అనే శీర్షికన 'సాక్షి'లో కథనం వెలువడింది. దీనిపై స్పందించిన అనకాపల్లి మైనింగ్ అధికారి సాంబశివారెడ్డి, ఇరిగేషన్ డీఈ సుజాత,ఏఈ లోకేష్‌లు శుక్రవారం ఇటుక బట్టీలను తనిఖీ చేశారు. నిల్వ ఉన్న మట్టిని, అనుమతులు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుం తదితర రసీదుల గురించి ఆరా తీశారు. కొంత మంది వాటిని అధికారులకు చూపించి వాంగ్మూలం ఇవ్వగా మరికొంతమంది పరారీలో ఉన్నారు. దీంతో వీరందరికీ నోటీసులు జారీ చేయాలని అధికారులు నిర్ణయించారు. అక్రమంగా మట్టి తరలించినందుకు గాను ఒక్కొక్క బట్టీకి సుమారు రూ.2లక్షల పైనే అపరాధ రుసుం విధించే అవకాశాలున్నట్టు సమాచారం. పాయకరావుపేట మండలం శ్రీరాంపురంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడ కూడా తనిఖీలు నిర్వహించారు. పాయకాని చెరువు నుంచి వేలాది క్యూబిక్ మీటర్ల మట్టిని లేఅవుట్ వద్దకు అక్రమంగా తరలించడాన్ని గుర్తించారు. కలెక్టర్‌కు నివేదిక సమర్పించి పెనాల్టీ విధించనున్నట్టు అధికారులు తెలిపారు.

అనుమానాస్పద మృతిపై పోస్టుమార్టం అధారంగా చర్యలు

కశింకోట : మండలంలోని బయ్యవరం గ్రామంలో గొర్లి సోమశేఖర్ (23) అనే యువకుడి అనుమానాస్పద మృతిపై పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అనకాపల్లి గ్రామీణ సీఐ రవికుమార్ శనివారం తెలిపారు. బయ్యవరంలో గురువారం రాత్రి జరిగిన గొడవ సందర్భంగా పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని సోమశేఖర్‌ను నలుగురు వ్యక్తులు కొట్టినట్టు, దీంతో శుక్రవారం తమ ఇంటి వద్ద మృతి చెందినట్టు అతని సోదరుడు త్రినాథ్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే వాస్తవం వెల్లడి కాగలదన్నారు. దీని ఆధారంగా నిందితులపై చర్యలు చేపడతామన్నారు.

185 మందికి సర్టిఫికెట్లు అందజేత



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం: గౌరీపట్నంలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో 185 మందికి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. దరఖాస్తుల పరిష్కారంపై తహసీల్దార్ తిరుమలరావుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్ కోన చంద్రరావు, ఎంపీటీసీ మంగ జగన్ పాల్గొన్నారు.

308 కిలోల గంజాయి స్వాధీనం

బుచ్చెయ్యపేట: భీమునిపట్నం, నర్సీపట్నం(బీఎన్) రోడ్డులో విజయరామరాజుపేట గ్రామం వద్ద 308 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎస్ఐ కుమారస్వామి తెలిపారు. గంజాయి తరలిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు శుక్రవారం వాహనాలు తనిఖీ చేసినట్టు చెప్పారు. ఓ వ్యాన్ అడుగు భాగంలో ప్రత్యేకంగా తయారు చేసిన 4 అరల్లో గల 77 ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకుని, జోలాపుట్ గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ వంతల భగవాన్‌ను అరెస్టు చేసినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.15 లక్షలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

ఆరు కిలోల గంజాయి స్వాధీనం

చీడికాడ: అప్పలరాజుపురం కాటా వద్ద ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ రామారావు తెలిపారు. అప్పలరాజుపురం కాటా వద్ద అనుమానాస్పదంగా ఆరుగురు సంచరిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు శనివారం ఉదయం వెళ్లి తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. తమిళనాడుకు చెందిన ఎం.డి.నాగుర్‌ఖాన్,ఎం.డి. యూసఫ్,ఎం.డి.ఇస్మయిల్,వసంతి సీతాశర్మతో పాటు ఒక మైనర్‌ను, పెదబయలకు చెందిన గోమంగి దేవినాయుడును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

క్లుప్తంగా

రింగ్‌రోడ్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి నేడు మంత్రి రాక

అనకాపల్లిటౌన్‌ : స్థానిక రింగ్‌రోడ్డు వైఎస్సార్‌ సీపీ కార్యాలయానికి ఆదివారం ఉదయం 10గంటలకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌, నూతనంగా ఎన్నికైన వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌ విచ్చేయుచున్నట్టు పార్టీ వర్గాలు శనివారం తెలిపారు. పార్టీ కార్యాలయానికి కార్పొరేటర్లు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటా

అనకాపల్లిటౌన్‌ : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు ఈనెల 3వ తేదీన జరిగే తన జన్మదిన వేడుకలకు దూరంగా ఉన్నట్టు తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్నేళ్లుగా తనకు ఆశీస్సులు అందిస్తున్న పెద్దలకు, మిత్రులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేద విద్యార్థులకు నేడు ఉపకార వేతనాలు

అనకాపల్లిటౌన్‌ : గవరపాలెం కొణతాల సుబ్రమణ్యం ఏసీ కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు(స్కాలర్‌షిప్స్‌) అందిజేస్తున్నట్టు గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2019 నుంచి 2023 వరకూ వివిధ కోర్సులో ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థులకు ఉపకారవేతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సుమారుగా 400 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ వేతనాలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఉపకార వేతనాలు తీసుకునే విద్యార్థులతో వారి తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు.

రేపు ఉచిత మెగా మెడికల్‌ క్యాంపు

అనకాపల్లిటౌన్‌ : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకుని గవరపాలెం వి.వి.రమణ రైతు భారతి హాల్లో ఈనెల 3న ఉచిత మెగా మెడికల్‌ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్యాంపు నిర్వహకులు భీశెట్టి కృష్ణ అప్పారావు, శిలపరశెట్టి బాబి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్‌ వైద్యనిపుణులు, గైనిక్‌, కీళ్ళు, నరాల వైద్యనిపుణులు విచ్చేయుచున్నట్లు పేర్కొన్నారు. వైద్యశిబిరాన్ని ఉదయం 8 నుంచి 2 గంటల వరకూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 124 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	---	---
రెండో రకం	4,000	4,100
మూడోరకం	3,900	3,900

అనకాపల్లి సినిమాలు

లవ్‌ యూ రామ్‌ : రాజా
టక్కర్ : సత్యనారాయణ స్క్రీన్‌-1
ఇండియానా జోన్స్‌ : సత్యనారాయణ స్క్రీన్‌-2
ఈ నగరానికి ఏమైంది? (మార్నింగ్‌,మ్యాట్నీ)
మాయా పేటిక (ఫస్ట్‌,సెకెండ్‌ షో) : షిర్డిసాయి
అశ్విన్స్‌ : పర్తిసాయి
నారాయణ అండ్‌ కో: వెంకటేశ్వర
స్పై : శ్రీసత్య
సామజవరగమన: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్‌: జిల్లా ఎన్టీఆర్‌ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 26 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్‌-6 యూనిట్లు, ఏ నెగిటివ్‌-3 యూనిట్లు, బీ పాజిటివ్‌-5 యూనిట్లు, ఒ పాజిటివ్‌-10 యూనిట్లు, ఏబీ పాజిటివ్‌ 2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్‌ సమాచారం

అనకాపల్లిటౌన్‌: ఇండేన్‌ గ్యాస్‌ ఏజెన్సీ ద్వారా శనివారం 466 మంది గ్యాస్‌ బుక్‌ చేసుకున్నారు. గతంలో బుక్‌ చేసుకున్న వారికి 349 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్‌ ఏజెన్సీ (ఫోన్‌నంబర్‌9441108144)ని సంప్రదించవచ్చు.

అర్హులందరికీ సంక్షేమ రక్ష

- నాలుగు వారాల పాటు జగనన్న సురక్ష
- సమస్యల పరిష్కారంపై ఇంటింటా జల్లెడ పడుతున్న వలంటీర్లు
- ఉచితంగా 11 రకాల సచివాలయ సేవలు



తుమ్మపాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న మంత్రి అమర్‌నాథ్‌

తుమ్మపాల : జగనన్న సురక్షతో ప్రజలందరికీ సంరక్షణగా జగనన్న ప్రభుత్వం నిలుస్తుంది. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న ఆలోచనతో ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకుని నెల రోజుల్లో పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌ జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా సచివాలయ అధికారులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సమస్యలపై జల్లెడ పడుతున్నారు.

తుమ్మపాల, కోడూరు సభల్లో సమస్యల పరిష్కారం మండలంలో 26 సచివాలయాల్లోను జగనన్న సురక్ష కార్యక్రమం ఇంటింటి సర్వే శరవేగంగా జరుగుతుంది. వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకుంటున్నారు. జగనన్న సురక్ష మొదటి కార్యక్రమం మండలంలో తుమ్మపాల, కోడూరు గ్రామాలలో చేపట్టారు. తుమ్మపాలలో వలంటీర్ల సర్వేలో వచ్చి 286 అర్జీలలో 70 శాతం మేర సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌, ఎంపీ భీశెట్టి సత్యవతి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఫలాలను అందించారు. పలు రకాల ధ్రువపత్రాలు అందించారు. కోడూరు గ్రామంలో 727 గృహాల నుంచి 402 మంది వివిధ ధ్రువీకరణ పత్రాల గుర్చి దరఖాస్తు చేయగా ఉచితంగా 319 పత్రాలను అందించారు.

11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితం

జనన, మరణ, కుల, ఆదాయ, సీసీఆర్‌సీ, రేషన్‌ కార్డు డివిజన్‌, హౌస్‌హోల్డ్‌ డివిజన్‌, మ్యూటేషన్‌, ఆధార్‌కు ఫోన్‌ అనుసంధానం, పంటసాగు కార్డులు, కొత్త రేషన్‌ కార్డులు, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా జారీ చేసేందుకు కార్యాచరణ చేపట్టారు. ఈ మేరకు జూలై 1వతేదీ నుంచి దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులకు వారం నుంచి నెల రోజుల్లో ఈ పత్రాలు ఉచితంగా అందించనున్నారు. వలంటీర్లు ఇంటికి వచ్చినప్పుడు ఇంటి యజమాని లేకుంటే సచివాలయంలో జరిగే క్యాంప్‌కు వెళ్లి 1902 హెల్ప్‌డెస్క్‌ ద్వారా అవసరమైన సహాయం పొందవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లిటౌన్‌ : ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నూతన శకానికి నాంది పలికిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్‌ పరిశీలకుడు దాడి రత్నాకర్‌ అన్నారు. గవరపాలెం అరుంధతీనగర్‌ 19, 22 సచివాలయాల పరిధిలో 80వ వార్డు కార్పొరేటర్‌ కొణతాల నీలిమ భాస్కర్‌ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించడం, ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్లను సత్వరం అందజేడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం 250మంది లబ్ధిదారులకు 11 రకాలైన ధ్రువపత్రాలను దాడి రత్నాకర్‌ పంపిణీ చేశారు.



లబ్ధిదారుకు కుల ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న దాడి రత్నాకర్‌

ఈ కార్యక్రమంలో జెడ్సీ ఎస్‌.వెంకటరమణ, డీటీ వై.శ్రీరాంమూర్తి, జీవీఎంసీ ఈఈ చిరంజీవి, పట్టణ సచివాలయాల కన్వీనర్‌ కొణతాల మురళీకృష్ణ, జీవీఎంసీ ఆర్‌ఐ మద్రా శేఖర్‌, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాండ్రేగుల శ్రీరామ్‌, విల్లూరి రాము, పెట్ల నాగేశ్వరరావు, బుద్ధ శేఖర్‌ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందిస్తాం



నేటి నుంచి ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో అన్ని సచివాలయాల పరిధిలో శెల రోజుల పాటు జరుగుతుంది. మొదటి రోజు జూలై 1న తుమ్మపాల, కోడూరు గ్రామాల్లో జగన్న సురక్షపై గ్రామసభ నిర్వహించి అర్హులందరికీ పథకాలు అందిస్తున్నాం.

–కె.వి.నర్సింహారావు, ఎంపీడీవో

సత్వరం ధ్రువపత్రం జారీ



ఉద్యోగ ప్రయత్నం కోసం రెండు రోజుల క్రితం జగనన్న సురక్ష సర్వేలో కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేశాను. బీసీ కుల ధ్రువీకరణ పత్రాన్ని వేగవంతంగా జారీ చేశారు. సాధారణ రోజుల్లో అయితే దరఖాస్తు చేసిన నెల రోజుల వరకు నిబంధనల ప్రకారం గడువు ఉంటుంది. పైగా రూ.50 నిర్ణీత రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుంది. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆ అవసరం లేకుండా ఉచితంగా కుల ధ్రువీకరణ పత్రాన్ని త్వరితగతిన అందించడం ఎంతో ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

–రెడ్డి భాస్కరరావు, ఈ.చౌడువాడ, కశింకోట

673 మందికి ధ్రువపత్రాల పంపిణీ



ఈ.చౌడువాడలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్‌రాజు, ఎంపీపీ లక్ష్మి

కశింకోట : జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం వల్ల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు సైతం పరిష్కారం కావడానికి అవకాశం కలుగుతుందని జడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు అన్నారు. మండలంలోని ఈ.చౌడువాడ, తీడ సచివాలయాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా 673 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వీటిలో తీడలో ఎక్కువగా 367 సర్టిఫికేట్లను అందివ్వగా 206 సర్టిఫికేట్లను కన్నూరుపాలెంలో పంపిణీ చేశారు. ఎంపీపీ కలగా లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కరించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ప్రత్యేక అధికారి రోజారాణి మాట్లాడుతూ ఈ కార్యకమంలో కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఇతర ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. దీర్ఘకాలికంగా ఇక్కడ ఎస్టీలు లేరని, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయకపోవడంతో సమస్యను అధికారుల దృష్టికి బాధితులు తీసుకు వచ్చి అర్జీ ఇచ్చారు. దీనిపై పరిశీలన చేసిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఎంపీడీవో రవికుమార్‌, తహసీల్దార్‌ సత్యనారాయణ, సర్పంచ్‌లు గున్నయ్యనాయుడు, శివ, చిరికి సత్యనారాయణ, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ కిషోర్‌, ఉప తహసీల్దార్‌ సురేష్‌నాయుడు, ఏవో ఖాన్‌, సచివాలయ కార్యదర్శి సత్యారావు, పాల్గొన్నారు.

సత్వరం కుల ధ్రువీకరణ పత్రం అందింది



మా కుమారుడు హర్షవర్ధన్‌ను నవోదయ స్కూలులో చేర్పించడానికి కుల ధ్రువీకరణ పత్రం అవసరం ఏర్పడింది. దీనికోసం జగనన్న సురక్ష కార్యక్రమంలో శనివారం దరఖాస్తు చేశాను. సత్వరమే సాయంత్రానికి ధ్రువీకరణ పత్రాన్ని అందించారు. జాప్యం లేకుండా ధ్రువ పత్రాలు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

–కూండ్రపు శ్రీనివాసరావు, కన్నూరుపాలెం

క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌

అనకాపల్లిటౌన్‌ : క్షేత్రస్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ అన్నారు. మండలంలో గోపాలపురం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం ఎంపీపీ గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో శనివారం ఆయన నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాల పుస్తకాలను లబ్ధిదారులకు అందజేస్తు, వారి సమస్యలను తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రూ.7.50 లక్షలతో కమ్యూనిటీ భవనాన్ని రూ.10 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని, రూ.కోటితో గోపాలపురం-పెద ముసిడివాడ రహదారి, రూ.23.50 లక్షలతో వెల్నెస్‌ సెంటర్‌, రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించగా మంత్రి అమర్‌నాథ్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు సీఎం జగన్‌మోహన్‌ రెడ్డి గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, అయినప్పటికీ అపరిష్కృతంగా ఉన్న ప్రతి ఒక్క సమస్య పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజలు వారి సమస్యలను తెలియజేస్తే కేవలం 24 గంటల్లో సమస్యలను పరిష్కరించడంతోపాటు, ప్రభుత్వం మంజూరు చేసే ధ్రువపత్రాలను కూడా పొందవచ్చన్నారు. నాలుగేళ్లలో నియోజకవర్గంలో దశలవారీగా ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందని, కొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ జెర్రిపోతుల లక్ష్మి పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి కృషి



సహకార సంఘం అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఆవిష్కరిస్తున్న రత్నాకర్‌

అనకాపల్లిటౌన్‌ : సుస్థిర అభివృద్ధికి సహకారం అనే నినాదంతో ప్రతి ఏడాది జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ పార్లమెంట్‌ పరిశీలకుడు దాడి రత్నాకర్‌ అన్నారు. గవరపాలెం గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (రైతు సంఘం బ్యాంకు) 101వ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కోసం సహకార సంఘాలు ఏర్పడ్డాయని, రైతులకు సేవలు అందిస్తూ జిల్లాలో ఉన్న సహకార సంఘాల్లో గౌరీ పీఏసీఎస్‌ అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు. సంఘం ద్వారా రైతుల వివిధ రకాలైన పంటలు పండించుకునేందుకు రుణాలు కూడా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం సంఘం అభివృద్ధికి సహకరించిన మాజీ చైర్మన్‌ కాండ్రేగుల కృష్ణ అప్పారావును రత్నాకర్‌ సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్‌ రిజిస్ట్రార్‌ రమణమూర్తి, సభ్యులు మళ్ల అప్పలనాయుడు, కర్రి మోదినాయుడు, త్రిమూర్తులు, ప్రసాదు పాల్గొన్నారు.

సహకార సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న నాగులాపల్లి పీఏసీఎస్‌ పర్సన్‌ ఇన్‌చార్జి ఉమామహేశ్వరరావు

మునగపాక : సహకార సంఘ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాగులాపల్లి పీఏసీఎస్‌ పర్సన్‌ ఇన్‌చార్జి మళ్ల ఉమామహేశ్వరరావు కోరారు. అంతర్జాతీయ సహకార దినోత్సవ సందర్భంగా శనివారం నాగులాపల్లి సొసైటీలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలందిస్తున్నామన్నారు.జిల్లా సహకార శాఖ అసిస్టెంట్‌ రిజిస్ట్రార్‌ రమణమూర్తి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా బహుళార్ధ సేవలందించే నిమిత్తం కామన్‌ సర్వీస్‌ సెంటర్లుగా మార్పు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం 86 మంది రైతులకు రూ.23 లక్షల మేర వ్యవసాయ రుణాలు అందజేశారు. సంఘ డైరెక్టర్లు బాబూరావు, ఎర్రయ్యనాయుడు, సీఈవో స్వామి పాల్గొన్నారు.

రెండు గడ్డివాముల దగ్ధం



బాధిత కుటుంబాలకు సాయం అందజేస్తున్న అనురాధ

కె.కోటపాడు : ఎ.భీమవరంలో ఇద్దరు రైతులకు చెందిన గడ్డివాములు శనివారం దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన తర్రా సోమునాయుడు, పినిశెట్టి అచ్చిబాబులకు చెందిన గడ్డివాములు ప్రమాదవశాత్తూ అగ్నికి ఆహుతయ్యాయి. చోడవరం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ బాధిత రైతులను పరామర్శించి, ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

20 హెక్టార్లలో సూక్ష్మ సాగుకు కలెక్టర్‌ ఆమోదం

నాతవరం: సూక్ష్మ సాగు నీటి వనరులు పథకం కింద రైతులకు రాయితీపై యూనిట్లు మంజూరుకు సంబంధించి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నామని సూక్ష్మసాగునీటి వనరులు పథకం జిల్లా ప్రాజక్టు డైరెక్టరు జి.వి.లక్ష్మి తెలిపారు. శనివారం గాంధీనగరంలో జగనన్న లేఅవుట్లలో నిర్మిస్తున్న ఇళ్లను ఆమె పరిశీలించారు. తర్వాత చమ్మచింత గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై ప్రజలకు వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది సూక్ష్మసాగు నీటి వనరులు పథకంలో 1200 హెక్టార్లలో బిందు తుంపర్ల సేద్యం చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నిబంధనలు ప్రకారం ఉన్న దరఖాస్తుదారులకు 20 హెక్టార్లలో సాగు చేసేందుకు కలెక్టరు అనుమతి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, ఎంపీడీవో హనుమంతరావు, జేఈ జోగారావు పాల్గొన్నారు.

ఘనంగా వెంకన్న వార్షికోత్సవం



స్వామి వారి సన్నిధిలో భక్తులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని అందలాపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా విచ్చేసి స్వామి వారికి పూజలు చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన భారీ అన్నసమారాధనలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.

వైద్య వృత్తి ఎంతో గొప్పది



ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులను సత్కరిస్తున్న ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు

అనకాపల్లిటౌన్‌ : వైద్యం వృత్తి చాలా గొప్పదని ఎంపీ సత్యవతి అన్నారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం అమ్మకానికి పెడుతున్న ప్రస్తుత రోజుల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉచిత వైద్యంతో ఆరోగ్యశ్రీ అమలు చేసి పేదలకు ఉచితంగా సేవలందిస్తున్నారన్నారు. అంతకుముందు మునగపాక, చూచుకొండ, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్‌.విమలగిరి, ఎస్తేర్‌రాణి, రమేష్‌నాయుడు, వినోద్‌కుమార్‌లను శాలువతో ఆమె సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా గ్రీవెన్స్‌ సెల్‌ అధ్యక్షుడు కాండ్రేగుల విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లిక



కోటవురట్ల సీహెచ్‌సీలో డాక్టర్స్‌ డే సందర్భంగా ఆకట్టుకున్న రంగవల్లిక

కోటవురట్ల : స్థానిక సీహెచ్‌సీలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులుగా మరిన్ని ఉత్తమ సేవలు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా స్టెతస్కోప్‌ ఆకారంలో వైద్య సిబ్బంది వేసిన రంగవల్లిక విశేషంగా ఆకట్టుకుంది.

యలమంచిలిలో క్రీడలకు ప్రోత్సాహం



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యలమంచిలి : క్రీడలు శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. మున్సిపాలిటీ పరిధి పెదపల్లి గ్రామంలో గత నెలలో వేమాంబిక జాతర సందర్భంగా జిల్లా స్థాయి ఎమ్మెల్యే క్రికెట్‌ కప్‌ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూల నుంచి 48 జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో పెదపల్లి జట్టు ప్రథమ స్థానం, రేవు పోలవరం జట్టు ద్వితీయ స్థానం పొందాయి. విజేతలకు శనివారం ఎమ్మెల్యే రమణమూర్తిరాజు చేతుల మీదుగా ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో క్రీడామైదానాలు తన హయాంలోనే అభివృద్ధి చెందాయని పట్టణంలో క్రీడలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. డీసీసీబీ మాజీ చైర్మన్‌ సుకుమారవర్మ, పట్టణ వైయస్సార్‌ సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, కౌన్సిలర్‌ దాసరి కుమార్‌ పాల్గొన్నారు.

బొడ్డేడకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ అచ్చియ్యనాయుడు

మునగపాక : పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ ఆడారి అచ్చియ్యనాయుడు అన్నారు. గవర కార్పొరేషన్‌ చైర్మన్‌ బొడ్డేడ ప్రసాద్‌ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మునగపాక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షునిగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికేందుకు ఆదివారం భారీ బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నామని, శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని ఆదివారం అనకాపల్లికి తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్న ప్రసాద్‌కు స్వాగతం పలికేందుకు కార్యకర్తలు తరలిరావాలని అన్నారు. ర్యాలీ రైల్వేస్టేషన్‌ నుంచి బెల్లం మార్కెట్‌ మీదుగా చిన నాలుగురోడ్ల జంక్షన్‌, నెహ్రూచౌక్‌, అనకాపల్లి జాతీయ రహదారి మీదుగా మునగపాక నందీశ్వర ప్రాంగణానికి చేరుకొని అక్కడ సభ జరుగుతుందని తెలిపారు.

సమావేశంలో సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, గంగప్పలనాయుడు, పార్టీ నేతలు నరాలశెట్టి సూర్యనారాయణ, పొలిమేర గణేష్‌, దాసరి అప్పారావు రామ్మోహనరావు, పిల్లి అప్పారావు, కాండ్రేగుల నూకరాజు, శరగడం జగన్నాథరావు, జగన్‌, గుంట్ల అప్పారావు, మొల్లేటి శంకర్‌, మందా రాము, వినోద్‌, కాశీబాబు పాల్గొన్నారు.

3న సామూహిక హారతి

అచ్యుతాపురం(అనకాపల్లి): ఈ నెల 3న ఆషాఢ మాస శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని అన్ని దేవాలయాల్లోనూ సామూహిక హారతి నిర్వహించాలని సమరసతా సేవా ఫౌండేషన్‌ సబ్‌ డివిజన్‌ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు సూచించారు. అచ్యుతాపురంలోని శ్రీకృష్ణ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం నిర్వహించిన సమరసతా సేవా ఫౌండేషన్‌ సమావేశంలో ఆయన మాట్లాడారు.

వాడ్రాపల్లిలో గ్రామసభ

మునగపాక : వాడ్రాపల్లి గ్రామానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్‌ కాండ్రేగుల నూకరాజు అన్నారు. వాడ్రాపల్లి సచివాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

ఎండ ప్రచండం



కశింకోటలో జన సంచారం లేక బోసి పోయిన ప్రధాన రహదారి

కశింకోట : మండల ప్రజలు శనివారం వేసవి తాపంతో సతమతమయ్యారు. నాలుగు రోజులుగా ఎండ తీవ్రతతో ఇబ్బంది తప్పడం లేదు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అత్యధికులు ఇళ్లకే పరిమితమయ్యారు. వృద్ధులు, పిల్లలు ఉష్ణోగ్రత భరించలేక ఇక్కట్లు చెందారు. ఎండ తీవ్రత వల్ల కశింకోటలోని ప్రధాన రహదారులు జన సంచారం లేక బోసిపోయాయి.